వాయిస్ టుడే

Special

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

గురువారం, అక్టోబరు 25, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



# అట్లాంటాలో అంగరంగ వైభవంగా

# GMA దసరా సంబరాలు

**అట్లాంటా, అక్టోబర్ 9 (వాయిస్ టుడే)**

అమెరికా జార్జియా రాష్ట్రం అట్లాంటా నగరంలోని శివ వుప్పుల ఫామ్‌హౌస్‌లో, గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ (+వీలా) ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు మరియు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో జార్జియా, టెక్సాస్, న్యూజెర్సీ, న్యూయార్క్, వర్జీనియా, పెన్సిల్వేనియా, డెలావేర్ తదితర రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో మున్నూరు కాపు కుటుంబాలు పాల్గొని దసరా సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. దుర్గా పూజతో ప్రారంభమైన వేడుకలు సాంప్రదాయబద్ధంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో సాగాయి. అనంతరం నృత్యాలు, పాటలు, సంగీత కచేరీలు, పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అట్లాంటా నగరంలోని శివ వుప్పుల ఫార్మ్‌హౌస్‌లో నిర్వహించిన వంటా-వర్పు, బతుకమ్మ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ పాటలు పాడారు. వంటా-వర్పులో తెలంగాణ సాంప్రదాయ వంటకాలను తయారుచేసి కుటుంబాలతో కలిసి ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలను GMA స్థాపకులు శివ వుప్పుల, గణేశ్ తోట, జనార్ధన్ పన్నెల ఆధ్వర్యంలో, జార్జియా రాష్ట్రం అట్లాంటా అధ్యక్షుడు కృష్ణ జప మరియు ఆయన చురుకైన బృందం పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, “ప్రవాసాంధ్రులలో ఐక్యతను బలోపేతం చేయడం, తెలుగు సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా కొనసాగించడం మా ప్రధాన లక్ష్యం. ఇలాంటి ఉత్సవాల ద్వారా మున్నూరు కాపు సమాజం మధ్య బంధాలను మరింత దృఢపరుస్తాం” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కృష్ణ జప మాట్లాడుతూ.. “ప్రతి సంవత్సరం ఇలాంటివి నిర్వహిస్తూ, మన సమాజం ఐక్యతను, మన సంస్కృతిని, మన పండుగల ఆనందాన్ని అమెరికా లో కొనసాగిస్తాం,” మన భవిష్యత్తు తరాలకు మన కట్టు బట్లు, పండుగలు సంస్కృతి తెలియజేయడం మా ప్రధాన ఉద్దేశం అని అన్నారు. అతిథులందరినీ సాదరంగా ఆహ్వానించిన నిర్వాహకులు, కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. మీడియా సహకారానికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ దసరా ఉత్సవం అమెరికా నేలపై తెలుగు మున్నూరు కాపు సంఘ ఐక్యతకు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రతీకగా నిలిచింది.







